RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 210 పేజీలు - 08 వెల - 02/- శనివారం 21 జూన్ 2025

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

☛ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం☛55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం ☛1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా☛పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం☛మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి☛బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



అక్షర వేదం/పాట్నా, జూన్ 20 : బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, మిగతావి 2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

☛వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
☛ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే..
☛అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్ 20 : ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్‌ఎస్ఎస్‌కు మిగతావి 2లో



## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

- విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

అక్షర వేదం/విశాఖపట్నం, జూన్ 20 :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్శాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మిగతావి 2లో

## బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

☛జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
☛ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
☛ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
☛23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
☛బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
☛ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
☛ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి





అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 20 : ప్రస్తుత ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే.. తెలంగాణ, ఎపి ఒకరికొకరు చెప్పుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను చర్చించామని పేర్కొన్నారు. బనకచర్లపై కూడా తమతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని తెలిపారు. తెలంగాణకు పైన, కింద ఉన్న మిగతావి 2లో

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్య నాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



## పోలవరంతో భద్రాచలం మునక

☛రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో...☛ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి☛తెలంగాణ జాగృతి



అక్షర వేదం/హైదరాబాద్,జూన్20: పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మిగతావి 2లో



## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

- ఏడెకరాల వరకు ఉన్న వారికి నిధులు జమ

అక్షర వేదం/హైదరాబాద్,జూన్20: రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి. మిగతావి 2లో



# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు. సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

# విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు ఢిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

# బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 20:** రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

# ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.



# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

(మొదటి పేజీ తరువాయి)

26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారు.. కానీ, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని గుర్తు చేశారు. 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని తెలిపారు. అందులో బనకచర్లపై చర్చిస్తామని అన్నారు. ఒక అడుగు ముందుకేసి తామే ఎపిని చర్చలకు పిలుస్తామని పేర్కొన్నారు.మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలని.. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని రేవంత్ అన్నారు. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని.. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. 2016, 2018లో ఎపి సర్కారు రెండు జివోలు ఇచ్చిందని.. జివోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని అన్నారు. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని పేర్కొన్నారు. 86 రోజుల్లో 400 టిఎంసిలు తరలించేలా బనకచర్లను డిజైన్ చేశారని.. గోదావరిలో 968 టిఎంసిలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని.. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అందుకే ఈ వివాదమని.. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని.. వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని అన్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 20 :**యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ,



సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 20:** మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్..



గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

# పోలవరంతో భద్రాచలం మునక

(మొదటి పేజీ తరువాయి)

మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పురుషో త్తమప ట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

- సుదీర్ఘంగా విచారించిన అధికారులు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 20:**ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్టు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

# కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 20:** బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వృథా కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది



# పట్ట పగలే మట్టిని తరలిస్తున్న మాఫియా

**- చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు**

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 20:** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలోని,నది అగ్రహారం వెళ్లే రోడ్డులో,అలుఫ్లెక్స్ కంపెనీ వెనుక భాగంలో,ఉన్నటువంటి ప్రభుత్వ గుట్టలను మట్టి మాఫియా పట్ట పగలే గుట్టలను ఖాళీ,చేస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్న వారిపై,చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు మైనింగ్ అధికారులు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం గుట్టలను,ఖాళీ చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతు జిల్లా అధికారులు స్పందించాలని పలువురు కోరారు.

# బియ్యం బస్తా పడి పలువురికి గాయాలు





**అక్షర వేదం/మల్దకల్/గద్వాల జూన్ 20:** గాయపడిన వారిని పరామర్శించిన ఎన్.హెచ్.పీ.ఎస్.నాయకులు అమరవాయి నుండి,గద్వాల జిల్లా కేంద్రానికి వెళుతున్న,సందర్భంలో రేషన్ లారీ నుండి,బియ్యం బస్తా పడి మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన సత్యమ్మ మరియు సుస్మిత అనే మహిళలలు గాయపడ్డారు.చికిత్స కోసం వారిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,నాయకులు దాసరిపల్లి రాముడు,ఉలిగేపల్లి నాగేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం వినతి పత్రం

**అక్షర వేదం/కాటారం, జూన్ 20:** మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డి వై ఎఫ్ ఐ శ్రీకాంత్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కి వినతి పత్రం అందజేతఈ సందర్భంగా మాట్లాడుతూ కాటారం శివారులోని ఊర చెరువును ఆనుకొని ఉన్న ఖాళీ స్థలం సర్వే నెంబర్ 71 లో మినీ స్టేడియం ను ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలనీ 30 లక్షల రూపాయలని మంజూరు చేసిందన్నారు. అప్పుడు ఉన్న అధికారులు దాన్ని నిర్లక్ష్యం చేయగా అది పెండింగ్లో ఉందన్నారు పెండింగ్లో ఉన్నటువంటి ఆ బడ్జెట్ ని ఈ ప్రభుత్వం క్రీడ ప్రాంగణానికి ఉపయోగించాలన్నారు. అదేవిధంగా కాటారం శివారులోని 49 సర్వే నెంబరు గల తిమ్మనుకుంటలో మినీ స్టేడియం ఏర్పాటు చేయడంలో కూడా విఫలం అయ్యారని చెప్పారు. కాటారం మండల కేంద్రంలో క్రీడాభివృద్ధి జరిగే విధంగా ఆ స్థలన్ని మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్ రైతు సంఘం నాయకులు గుమ్మడి తిరుపతిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారా...?

**● జిల్లాలో కనీసం రోడ్స్‌కి, ప్యాచెస్ వేయండి రేవంత్ మహాప్రభు**

**● బీజేపీ జోగులాంబ గద్వాల మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి**



**అక్షర వేదం/అలంపూర్ జూన్ 20:** కేంద్రం ప్రభుత్వం వేసిన రోడ్లే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదు అలంపూర్ పట్టణ కేంద్రంలో అలంపూర్ మరియు పట్టణం మండల అధ్యక్షులు శరత్ బాబు,గొంగల ఈశ్వర్, ఆధ్వర్యంలో, అలంపూర్ లో,రోడ్లు వేయాలని ఒకరోజు దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి హాజరై మద్దతు తెలుపి అనంతరం మాట్లాడుతూ.నేడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో జాతీయ రహదారులు వెయ్యకుంటే హైదరాబాద్ వెళ్లాలంటే కనీసం10,గంటలు పట్టేదని ముందు ప్రభుత్వం వేసిన రోడ్లే తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం కనీసం గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేయలేదని మండిపడ్డారు.జోగులాంబ గద్వాల జిల్లాలో కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఏ,గ్రామానికి రోడ్డు వేయలేదని అన్నారు అదే విదంగా 2009,భారీ వరదకు పూర్తిగా నష్టంపోయిన అలంపూర్ ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించి మౌలిక సదుపాయాలు,లేక పూర్తిగా ఇబ్బంది పడుతున్నారు.పట్టణం లో,సీ.సీ.రోడ్స్ పూర్తిగా పాడైనా ఏమాత్రం పట్టించు కోవడం లేదు జిల్లాలో ఎటు చూసిన ఇదే పరిస్థితి ఉన్నది అని అన్నారు.త్వరగా ఈ కాశపురం రోడ్డు పట్టణ,సీ.సీ.రోడ్స్,2009 వరద సందర్భంగా ఇచ్చిన ప్లాట్స్ మౌలిక సదుపాయాలు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 2023,బీజేపీ అభ్యర్థి రాజ్ గోపాల్,బీ.జే.వై.ఎం.రాష్ట్ర ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ ఓబీసీ రాష్ట్ర నాయకులు నాగమల్లయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర రెడ్డి ఇటిక్యాల మండలం అధ్యక్షులు అబ్దుల్లా,జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగ స్వామి,పట్టణం ప్రధాన కార్యదర్శి నరేష్,జగన్ మోహన్ రెడ్డి,మధురవాణి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జై నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పల్లె రాజుకు ఘనంగా సన్మానం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** జై నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులు గా,ఎన్నికైన పల్లె రాజు ని,సన్మానించిన జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జై నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులు పల్లె రాజు ని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.నడిగడ్డలో యువత రాజకీయం చేసి రాజకీయ నాయకులుగా ఎదుగుతూ రాజకీయంగా యువత ముందుకు రావాలని,జై నడిగడ్డ యువత పొలోపితం చేస్తా,అని పల్లె రాజు అన్నారు.అదే విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో బహుజన అభివృద్ధి కొరకై వైపుగా ముందడుగు వేస్తూ మిగతా అన్ని సంఘాలను కలుపుకుంటూ ముందుకు పోవడమే జై నడిగడ్డ లక్ష్యంగా మేము భావిస్తున్నామని పల్లె రాజు అన్నారు.అదే విధంగా అన్ని కూడా అన్ని సంఘాలలో కూడా కచ్చితంగా ఐకమత్యంగా ఉండి ముందుకు సాగి బహుజన అభివృద్ధి కొరకై జోగులాంబ గద్వాల జిల్లాలలో చూపించా లన్నది సంఘాల యొక్క భావనని తెలిపారు.కాబట్టి ఈ సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లాలో స్వేరోస్ ఆధ్వర్యంలో సన్మానించి నటువంటి స్వేరో నాయకులకు అందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ ఉపాధ్యక్షులు రఫీ,సీనియర్స్ స్వేరో నాయకులై నటువంటి జమ్మన కరుణాకర్,డౌలు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు..

**● చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్20:** బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కి బూరుగు వంశీకృష్ణ(బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి) ఫిర్యాదు చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి గల్లీకో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి,కోడి కూయకముందే, మద్యం ఏరులై పారుతున్న విషయాన్ని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులైన, ఎస్సై సిఐ కి మా సంస్థ తరఫున బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశానన్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి వారి విధులను నిర్లక్ష్యం చేస్తూ ధనార్జన ధ్యేయంగా సంబంధిత అధికారులు బెల్ట్ షాపు యాజమాన్యాలకు నిర్వహించుకునే పూర్తి స్వేచ్ఛను ఇచ్చి ఈ ప్రాంత యువతను ప్రజలను చెడు, వ్యసనాలకు బానిసలయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని శుక్రవారం వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్20:** గోదావరిఖని పట్టణంలోని సబ్ సెంటర్ సెవెన్ పరిధి లోని అంగన్వాడి సెంటర్లో శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ వండి పెట్టారు. పోషక విలువల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకురాలు రమాదేవి తో పాటు చిన్నారుల , తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# ఒకవైపు సీడ్ పత్తితో శ్రమ దోపిడి మరో వైపు ప్రవేట్ స్కూల్స్ ఆర్థిక దోపిడి

**● యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** ఒక వైపు సీడ్ పత్తితో,శ్రమ దోపిడీ మరోవైపు ప్రైవేట్ స్కూల్స్,ఆర్థిక దోపిడి గద్వాల ప్రజలను జలగల పీల్చుకుని తింటున్నారు.యువ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి.మాట్లాడుతూ నేడు జోగులాంబ గద్వాల జిల్లాలో,మధ్య తరగతి కుటుంబాలను ఒక వైపు సీడ్ పత్తి మాఫియా ఆర్గనైజర్లు,శ్రమ,దోపిడీ చేస్తుంటే మరొకవైపు ప్రైవేటు విద్య పేరుతో స్కూల్లో,యజమానులు ఆర్థిక దోపిడి చేస్తూ మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారు. అని,గాజుల కృష్ణరెడ్డి మండిపడ్డారు కట్టడి చేయాల్సిన ప్రభుత్వాలే రాజకీయ ఒత్తులకు తలోగ్గి,జోస్యం చూస్తుంటే,ఈ నడిగడ్డ ప్రాంతం అభివృద్ధి సాధ్యం కాదని తెలిపారు.ప్రశ్నించే తమలాంటి వారిని నోరు మూయిస్తే ప్రజల అసహనం తర్వాత తిరుగుబాటే మొదల వుతుందని హెచ్చరించారు.నడిగడ్డ ప్రాంతంలో అణగారిన,ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనారిటీ సబ్బండ వర్గాల పట్ల,ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు,చిత్తశుద్ధితో శ్రమ మరియు ప్రైవేటు విద్య పేరుతో ఆర్థిక దోపిడిని,అరికట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

# రైతులకు పెట్టుబడి భరోసా 175.49 కోట్లు నేరుగా ఖాతాల్లోకి...

**● వానాకాలం సాగుకు ముందే జోగులాంబ గద్వాల జిల్లాలో 1.48 లక్షల మందికి లబ్ధి...**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న,రైతు భరోసా పథకం ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలోని,1.48 లక్షల మంది రైతులకు,రూ.175.49,కోట్లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.రైతు భరోసా పథకం రైతుకు భరోసా మాత్రమే కాదు,భవిష్యత్తుపై ఆశ కూడా,వానాకాలం పంటల సాగుకు అవసరమైన,పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం,ఈ చర్య తీసుకుందని తెలిపారు.నేడు సాయంత్రం వరకు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన 1,48,182 మంది అర్హులైన రైతులకు రూ.175 కోట్ల,49 లక్షల 7,వేల 306 రూపాయలు పెట్టుబడి సాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయబడిందని తెలిపారు.అర్హులైన రైతుల బ్యాంకు,భూ వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేసి,నిధులను సమర్థ వంతంగా జమ చేశామని మిగిలిన రైతులకు కూడా త్వరలో సాయం జమ చేయబడుతుందని అధికారులు తెలిపారు.రైతు కాళ్లకు బాసటగా నిలవాలి అంటే మాటలు చాలవు చర్యలే,మాధ్యమం,రైతు భరోసా దానికి నిదర్శనం,ప్రతి ఎకరాకు ప్రతి రైతుకు,ప్రభుత్వం ఒక మిత్రుడిలా ఉండేందుకు,ఈ పథకం ఒక వేదికగా మారుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థిని సంధ్యకు నగదు బహుమతి అందించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** ఇంటర్మీడియట్ ఫలితాల,లో 991 మార్కులు సాధించిన విద్యార్థిని సంధ్య కు,ప్రోత్సాహకం నగదు బహుమతిగా అందించిన గద్వాల ఎమ్మెల్యే,గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ,బాలికల కళాశాల లో,ఇంటర్మీడియట్ ఫలితాలలో 991,మార్కులు సాధించిన విద్యార్థిని గద్వాల మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన,సంధ్య కు,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా సీనియర్ నాయకులు,జి.వేణుగోపాల,30 వేలు రూపాయల నగదు ప్రోత్సాహకం బహుమతిగా అందజేశారు.భవిష్యత్తులో విద్యార్థినికి చదువుకోడానికి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అన్ని విధాలుగా ఆర్థికంగా,అండగా,ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్,విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం అందించిన రైతులు

**● భూ రికార్డులో మా పేర్లు నమోదు చేయమని రైతుల విజ్ఞప్తి**



**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 20 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం లోని నిమ్మగూడెం గ్రామంలోని రైతులు వారి సమస్యను తెలియపరచడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతి పత్రం అందించడానికి కలెక్టర్ కార్యాలయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిమ్మగూడెం గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 113, 114, 117, ఇలాంటి కొన్ని బిట్లు బాసర పహాని ద్వారా 1954 – 55వ సంవత్సరంలో అటవీ శాఖ భూమిని మా పూర్వీకులు ఆదివాసీలు గుర్తించి అట్టి భూమిలో ఉన్న చెట్లను వాటిని చదును చేసి, సాగు చేసినారు. ఆ సమయంలో అటవీశాఖ అధికారులు భారత అటవీ హక్కు చట్టం 1927 ప్రకారం మా పూర్వీకులను అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచారు. మా వాళ్లు సాధించుకున్న భూమిని మేము, నాటి నుండి నేటి వరకు మోకాపై ఉన్నాము. కానీ అనర్హుల పేర్లను స్థానిక రెవెన్యూ శాఖ వారు షెడ్యూల్డ్ ప్రాంతం వారు అని తెలిసి కూడా వీరి పేర్లను రికార్డులో నమోదు చేసినందున పరిశీలించమని జిల్లా కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రం అందించడం జరిగింది. కానీ జిల్లా కలెక్టర్ టూర్ లో ఉన్నందున ఏవో కు వినతి పత్రం అందించడం జరిగింది. వారు వారు సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కు అందించి విషయం తెలియపరుస్తానని ఈ సందర్భంగా వారు రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మగూడెం రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రామగుండంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి: ఎమ్మెల్యే

● వందల కోట్ల రూపాయలతో రామగుండం అభివృద్ధి చేస్తున్నాం




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్20:** అభివృద్ధి పథంలో రామగుండం ముందుకు దూసుకుపోతున్నదని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శుక్రవారం ఎన్టిపిసి హెలీప్యాడ్ ట్యాంక్ నుండి నర్రశాల పల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలతో రామగుండంలోని అన్ని డివిజన్ లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. రామగుండంలో మూత పడిన జెన్ కో పవర్ హౌస్ స్థానంలో 55వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టు సాధించామని అన్నారు. రామగుండానికి పునర్వైభవం తెచ్చే విధంగా నవ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ.. రామగుండంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. కాకా వెంకట స్వామి కృషితో సింగరేణి కార్మికులకు ఫించన్ మంజూరయినప్పటికీ నాటి నుండి నేటి వరకు పెరగలేదని దృష్టికి వచ్చిన వెంటనే పార్లమెంట్ లో ప్రస్తావించి ఫించను మొత్తం పెరగడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల హర్షం

● టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 20:** తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం గా 70 లక్షల మంది రైతులకు రా ష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధు లను విడుదల చేసి రైతులందరి ఖాతాల్లో నిధులను జమ చేయడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర క న్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. వర్షాకా లం సీజన్ లో తొలకరి ప్రారంభమై వ్యవసాయ పనులు ముమ్మరమైన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు వర్షా కాలం పంట ఖరీఫ్ సీజన్ కింద పె ట్టుబడి సాయం కోసం ఎంతో ఆశ గా ఎదురు చూస్తున్న రైతు భరోసా ఆర్థిక సహాయం పథకం కింద సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖా తాల్లో నిధులను జమ చేయడంతో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంద ని మరోసారి స్పష్టమైందని శేర్ న ర్సారెడ్డి పేర్కొన్నారు.అర్హులైన రై తులందరికీ ఖాతాల్లో ఒక్క సీజన్ కు ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున నిధులను రాష్ట్ర ప్రభు త్వం జమ చేయడంతో అన్న దాత ల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవు తోందనీ,ఈ నిధులను విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీ ర్చడానికి ఎంతగానో ఉపయోగపడ తాయనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు.

# ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక

● జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 20:** జోగులాంబ గద్వాల జిల్లా,జిల్లా అదనపు కలెక్టర్, నర్సింగారావు మాట్లాడుతూ,బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో,ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కి డిప్ ద్వారా,ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు.శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో 2025,26 విద్యా సంవత్సరంనకు ఒకటవ తరగతిలో చేరేందుకు 57,సీట్లు నాన్ రెసిడెన్షియల్ ఐదో తరగతిలో చేరేందుకు 59,సీట్లు రెసిడెన్షియల్ కేటాయించగా మొత్తం 760,మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.గ్రూప్ వారీగా వీరిలో 33%,రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా,మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కిడిప్ తీసినట్లు తెలిపారు అదే విధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు,జనరల్ కోటాలో ఐదు మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్య క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయిస్తామని తెలిపారు.ఎంపికైన విద్యార్థులు తమ దృవపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు లక్కీ డ్రా,ప్రక్రియ నిబంధనలకు అను గుణంగా పూర్తి పారదర్శకంగా జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి: ఐఎన్టియుసి

● మారుపేర్ల సమస్య వెంటనే పరిష్కరించాలని సిఎండీని కోరిన జనక్ ప్రసాద్



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్20:** సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ను శుక్రవారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలోకలిసి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టియుసి ప్రతినిధి బృందం సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగాసింగరేణిలో గత కొంత కాలంగా కొనసాగుతున్న మారుపేర్ల సమస్యపై కూలంకషంగా చర్చించారు. దీనిపై తక్షణంగా సర్క్యులర్ జారీ చేసి పరిష్కరించాలని కోరారు. మెడికల్ బోర్డుల నిర్వహణలో లోపాలుగతంలో హైయ్యర్ సెంటర్ కు రెఫర్ అయిన కార్మికులకు మళ్లీ కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల జీతాలు నిలిపివేయబడ్డాయని, దీనివల్ల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ కార్మికులకు మరో అవకాశంఉద్యోగం నుంచి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి (సర్దార్లు సహా) ఒక్కసారి వన్ టైమ్ అవకాశం ఇవ్వాలని కోరారు.హైదరాబాద్ లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారందాదాపు 3,700 మందికి పైగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించాలని కోరారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా ఆసుపత్రులన్నింటిలో మందుల కొరత ఉందని, వెంటనే వాటిని పూర్తిగా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మెడికల్ బోర్డు నుంచి తిరిగి పనికి వచ్చిన వారికోసం వన్ టైమ్ సెటిల్మెంట్మెడికల్ బోర్డు ద్వారా ఫిట్ ఫర్ సేమ్ డ్యూటీగా ప్రకటించబడి, రిటైర్మెంట్కు రెండేళ్లలోపు ఉన్న కార్మికులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్లు దాస్ , అక్బర్ అలీ, రీజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 20:** మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఘనంగా జరిగింది.లయన్స్ క్లబ్ అ ధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మా ట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్ పల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శి బిరం రేకుర్తి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చే కంటి పరీక్షలు చేశారని దాదాపు 300 మంది కంటి వైద్య శి బిరానికి హాజరైనారు.ఇందులో 50 మందికి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి లయన్స్ క్లబ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పి టల్ కు పంపించడం జరిగిందని అ క్కడ ఆపరేషన్ చేసి అనంతరం తి రిగి ఆత్మకూర్ గ్రామం కు ఉచితం గానే బస్ లో తీసుకు వస్తామని అ న్నారు. ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొం దాలని అదేవిధంగా సంవత్సరం ఆ రు సార్లు కంటి వైద్య శిబిరం రెం డుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తా మని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏ ర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్ర జలు అత్యధిక మంది సద్వినియో గం చేసుకున్నారని మరియు ప్రభు త్వ పాఠశాలలో గాని హాస్టల్లో గాని ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపా రులకు అంబ్రెల్లాలు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా అందిస్తుందని పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్ల బ్ సేవలు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందు ల శ్రీనివాస్,సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, వెల్మల శ్రీనివాసరావు,మర్రి భా స్కర్,ఆల్ రౌండర్ గంగాధర్ లయ న్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పా ల్గొన్నారు.

# ప్రపంచంలో భారతదేశం సత్తా చాటిన మోడీ..!

● 11 ఏళ్ల బిజెపి పాలనపై దేశంలో విస్తృత ప్రచారం




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్20:** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నరేంద్రమోడీ 11సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంకల్ప సాకార వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు ... రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆదేశాలతో గోదావరిఖనిలో రచ్చ బండ నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించింది..వికసిత్ భారత లక్ష్యం సాకర దిశగా, ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతూ, ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యావత్ దేశం ప్రధాని కి అభినందనలు తెలుపుతుందన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రపంచ దేశాలకు మన బలమేంటో చూపించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి నూతన ఒరవడి సృష్టించిందని అన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు మూడు నెలల పాటు ఉచిత రేషన్ సన్న బియ్యం, ఉజ్వల యోజన గ్యాస్, ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్, రహదారులు హైవేల నిర్మాణం, గురించి వివరించారు. నాయకులు ఊరకొండ అపర్ణ, కోడూరు రమేష్, గుండబోయిన భూమయ్య , ఐత పవన్ కుమార్, జక్కుల నరహరి, అందే రాజ్ కుమార్ చారి, బుంగ మహేష్, పిట్టల కొమురయ్య, అంకర్ భరత్, కళ్యాణ్, బాలు, పృధ్వీరాజ్, దాసరి సుమ, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక అక్షరాభ్యాసం

**అక్షర వేదం/రాయికల్ జూన్ 20:** రాయికల్ మండలం మండలంలోని వడ్డలింగాపూర్ మత్య నాయక్ తండా అంగన్వాడి కేంద్రంలో రాయికల్ సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు స్నేహపూరితమైన వాతావరణంలో విద్యను అందిస్తూ వారి యొక్క మానసిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని పిల్లలకు మంచి అలవాట్లు. సంభాషణ ఆట పాట కథ సుజనాత్మకత సంసిద్ధులతో కూడినటువంటి విద్యను అందించబడునని ప్రభుత్వం వారు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు భూక్యానందు, గ్రామ కార్యదర్శి రాకేష్, అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆయమ్మ, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డపల్లి రాంచందర్ జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/మంచిర్యాల జూన్,20:** మంచిర్యాల జిల్లాలో జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డపల్లి రాంచందర్ జన్మదిన వేడుకలను తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా మహిళ కన్వీనర్ మద్దెల భవాని ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ ఎక్కడ ఎస్సి లపై దాడులు జరిగిన వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తూ నిరంతరం వారి కి అండగా నిలుస్తున్న వడ్డపల్లి రాం చందర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్య తో సుఖ సంతోషంలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కనకం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ను బెదిరించిన వ్యక్తిపై కేసు

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,జూన్ 20 :** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ ను బెదిరించడంతో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.వివరాలలోకి వెళ్ళితే మేడిపల్లి మండల న్యూస్ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు విధి నిర్వహణలో భాగంగా అక్రమ నిర్మాణంపై కథనం వ్రాయడంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన దయ్యాల మహేష్ అను వ్యక్తి జర్నలిస్ట్ ఇంటికి వెళ్ళి నువ్వు నా ఇంటిపై కథనం ఎలా వ్రాశావని,నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడంతో ఆ వ్యక్తిపై విచారణ జరిపి 351(2),351 బిఎన్ఎస్ సెక్షన్ల కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు.



# పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**• బిఆర్ఎస్వి నాయకులు**

అక్షర వేదం/అయిజ అలంపూర్: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల,విద్యశాఖ అధికారులు వెంటనే పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ ల,యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ,బిఆర్ఎస్వి నాయకులు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటూ,స్కూల్ కి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి అయిజ మండల కేంద్రంలో,ప్రైవేట్ పాఠశాలలు మాఫియా లాగా తయారైంది అని మండిపడ్డారు. బిఆర్ఎస్,బీఆర్ఎస్వి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు అమ్ముకోవడం జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేరసారాలు నడుపుతున్నారు.పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో,మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద మరియు మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25,శాతం రాయితీ ఇవ్వాలని కానీ నిబంధనలు పాటించకుండా విద్యార్థులను



విద్యార్థుల తల్లి దండ్రులను మోసం చేస్తున్నారు ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే విచారణ ప్రారంభించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గుర్తింపు లేకుండా, వసతులు,ప్లే గ్రౌండ్,ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి అయిజ మండలంలో ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో విచ్చల విడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ అయిజ మండలంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చల విడిగా విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి.అనేక సార్లు గద్వాల జిల్లా అధికారుల,దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.అయిజ మండలంలో కొన్ని గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతు అడ్మిషన్లు చేస్తున్నారు.2 వ,3 వ తరగతి లకి 36,వేల నుండి 50,వేల వరకు తీసుకోవడం జరుగుతుంది నిబంధనలు పక్కన పెట్టి బుక్స్ యూనిఫామ్,పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.లక్షలాది రూపాయలను ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు,దానికి తగినట్లుగా సదు పాయాలు కల్పించడం లేదు.అధిక ఫీజులు వసూలు చేస్తూ,కనీస సదు పాయాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని,వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేష వెంకటేష్,అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్ బిఆర్ఎస్వి అయిజ మండల అధ్యక్షుడు బింగిదొడ్డి మాత్తాలి,అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి,నక్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

**• రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**• ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**

**• మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక**






అక్షర వేదం/మంచిర్యాల, జూన్ 19: తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్, జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో- కన్వీనర్లు వెంకట స్వామి

**మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కైంది.అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య), ఉపాధ్యక్షుడుగా వెంకటస్వామి(ప్రజాపాలన), కార్యదర్శిగా గడ్డం సత్యంగౌడ్(నేటిధాత్రి), సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్, నరేందర్, సుమన్,రవి, కొంక రవికుమార్ (దిశ), సునార్కర్ రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్, ఇప్ప సురేష్, సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారి గా సబ్బని భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్, ఎస్. మల్లేష్తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నిక్కైనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# రామగుండం కార్మిక క్షేత్రం కాకాకు పెట్టిన పేరు..!



**• ఎయిర్ పోర్టు ఏర్పాటుకు విశేష కృషి..**

**• పెద్దపల్లి జిల్లాలో విస్తృతంగా పర్యటించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



అక్షరవేదం/గోదావరిఖని: జూన్20: రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేసేందుకు విశేష కృషి చేస్తున్నట్టు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం ఎన్టీపీసీ సమీపంలో హెలీప్యాడ్ ట్యాంక్ నుంచి నర్రశాలపల్లి గ్రామం వరకు రూ.రెండు కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి ఎంపీ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గతంలో బసంత్నగర్ లో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయడానికి గల అవకాశాలను రిపోర్టు తయారు చేశారని, కానీ అది సాధ్యం కాదని ఎయిర్ పోర్టు అథారిటీ వారు తెలపడంతో మళ్ళీ మరో స్థలాన్ని పరిశీలించాలని తాను లేఖ రాసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్గాంలో ఉన్న 500 ఎకరాల పైచిలుకు స్థలాన్ని అథారిటీ అధికారులు పరిశీలించి వెళ్ళారని, సంబంధిత రిపోర్టు రావాల్సి ఉందన్నారు. రామగుండం నుంచి హైదరాబాద్ వెళ్ళడానికి 250 కిలోమీటర్ల దూరం ఉన్నందున ఇక్కడి కార్మికులు, ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా రామగుండం ప్రాంతంలో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్టు ఎంపీ తెలిపారు. అలాగే కాకా వెంకటస్వామి కార్మికుల కోసం ఫెన్షన్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని, కానీ దానిని ఇప్పటి వరకు పెంచలేదన్నారు. ఫెన్షన్ ట్రస్టుకు ప్రతి టన్ను బొగ్గుపై రూ.20 చెల్లించేలా పార్లమెంటులో మాట్లాడి చొరవ చూపానని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాజ్ కుమార్, అర్చకులు జయంత్ శర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వివేక్ కు మంత్రి పదవి వస్తే 108 కొబ్బరి కాయలు కోడతానని గోదావరిఖనికి చెందిన కాకా అభిమాని కామ విజయ్ మొక్కుకోగా, ఆ కోరికను ఎంపీ వంశీకృష్ణ కొబ్బరికాయలు కొట్టి తీర్చారు. ఎంపీ మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించానని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో, దేవుని కృపతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో పి.మల్లికార్జున్, గుమ్మడి కుమారస్వామి, పాకాల గోవర్ధన్రెడ్డి, కామ విజయ్, తిప్పారపు మధు, దుబాసి మల్లేష్, రాచకొండ కోటేశ్వర్లు, గడ్డం మధు, కోరం నరేందర్ రెడ్డి, జావెద్, మండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## జల యోగాతో ఆరోగ్యవంతులుగా ఉండండి

అక్షర వేదం/కోరుట్ల జూన్ 20: యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం యోగా జలయుగ శిక్షకులు సైకా లజిస్ట్ డాక్టర్ గుండేటి రాజా రత్నా కర్ మెట్ పల్లి శివారు ప్రాంతంలో ఉన్న సిమ్మింగ్ స్విమ్మింగ్ పూల్ లో జల యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శిక్షకులు డాక్టర్ రా జా రత్నాకర్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరూ చేయాలని ఆరోగ్య వంతులుగా ఉండాలని జల యోగ ఇటువంటిది ఎంతో ప్రోత్సాహం ఉంటే గాని జలయోగ చేయడం క ష్టమని దీనిని ఎవరికైనా శిక్షణ ఇ వ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఎవ రైనా సంప్రదించి శిక్షణ తీసుకోవాల ని అన్నారు.పట్టణంలోని పలువు రు జల యోగా శిక్షణ చూసి ఆ శ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

## 11 సంవత్సరాల మోడీ సుపరిపాలన సంకల్ప సభ ప్రోగ్రాం




అక్షర వేదం/జైపూర్ జూన్ 20: 21-06-2025 రోజున 11 సంవత్సరాల మోడీ సుపరిపాలన సంకల్ప సభ ప్రోగ్రాం ప్రతి ఒక్క గ్రామంలో నిర్వహించే విధంగా ప్రతి ఒక బీజేపీ కార్యకర్త ఈ ప్రోగ్రాం లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం వస్తున్నారు. భారతదేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుదీర్ఘ పాలన వలన దేశానికి రక్షణలో ఆర్థిక అభివృద్ధిలో ధర్మ పరిరక్షణలో అన్ని విధాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న విషయాలను దేశంలోనే ఎక్కువ కాలం ప్రధాని మంత్రిగా నరేంద్ర మోడీ కొనసాగాలని కోరుకుంటూ,,,, ప్రతి ఒక్క కార్యకర్త తప్పకుండా రాగలరని మనవి స్థలం-పెగడపల్లి గ్రామంలో రేపు ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం కానుంది.బిజెపి జైపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి రామగిరి రామ్.

## జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం పరిశీలన



అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 20: కొర్లకుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,ఎన్ క్యూ ఏ ఎస్ జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం గురువారం డాక్టర్ సునిత పలివల్ , డాక్టర్ గంగతరన్ పరిశీలించారు . ఎన్ క్యూ ఏ ఎస్ బృందం సభ్యులు డాక్టర్ సునిత పలివల్ , డాక్టర్ గంగతరన్ పరిశీలించారు . రికార్డు లను, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను క్షున్నంగా పరిశీలించి , వైద్య సేవలపై అంశాలను అడిగారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రమింగ్ అధికారులు డా ,శ్రీదేవి డా .ఉమాదేవి , డాక్టర్ సందీప్, డి పి ఓ చిరంజీవి ,ఇంచార్జి జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్ , డి డి ఎం మధుబాబు , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ , రాజకుమారి జ్యోతి , మమత, డి ఈ ఓ సుమన్ , ఫార్మసిస్ట్ భాగ్య లక్ష్మి , ల్యాబ్ టెక్నీషియన్ రాజు , ఏఎన్ఎంలు. ఆశలు పాల్గొన్నారు .

## రైతు భరోసా నిధులు విడుదల

అక్షరవేదం/జగిత్యాల,జూన్ 20: రైతుభరోసా పథకం పెట్టుబడి సాయం నిధుల విడుదల శుక్రవారం కూడా కొనసాగి నట్లు జిల్లా వయసాయశాఖ అధికారి వి. భాస్కర్ తెలిపారు జిల్లాలోని మొత్తం 2,48,550 మంది రైతులు,4.18 లక్షల ఎకరాలకు చెంది ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.251.14 కోట్ల నిధులు రావలసి ఉందన్నారు.ఇప్పటి వరకు 2,10,145 మంది రైతులకు రూ.190.62 కోట్ల నిధులు వచ్చాయన్నారు. మిగిలినవారికి నిధుల విడుదల కొనసాగుతుందని వివరించారు



# జంతువులు రోడ్ల మీద తిరుగకుండ చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని, ప్రమాదాలు జరుగకుండా చూడాలని విజ్ఞప్తి

**అక్షర వేదం/బెల్లంపల్లి జూన్ 20:** మాదిగ హక్కుల దండోరా ఆద్వర్యంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రాలు ఈ రోజు మాదిగ హక్కుల దండోరా ఏం హెచ్ డి ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ అధ్యక్షతన బెల్లంపల్లి ఎం ఆర్ ఓ, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతు పట్టణంలోని నంబర్ 2 ఇంక్లైన్ బస్తి.సుభాష్ నగర్ బస్తీల్లో విచ్చల విడిగా తిరుతున్న పందుల వలన తేది.18 05 2025 నాడు అబం శుభం తెలియని ఇక పసి బాలుడు మరణించడ0 చాల బాధాకరం అని అందులో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం ఉందని ఒక ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు దీనికి కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా ఎం హెచ్ డి డిమండ్ అన్నారు.అదే కాకుండ పట్టణంలో శాంతి ఖని మైన్ కు డ్యూటీ లకు వెళ్ళే కార్మికులకు కూడా పందుల వలన. కుక్కల వలన .అవుల వలన.చాల ఇబ్బంది అవుతుందని



అన్నారుముఖ్యంగా సింగరేణి కార్మికులు డ్యూటీ సమయాలలో డ్యూటీ కి వెళ్తుంటే రోడ్ల మీద పందులు.అవులు కుక్కలు అడ్డం వచ్చిన కారణంగా తీవ్రంగా ప్రమాదాల బారిన పడుతున్నారు . కొందరు కార్మికులు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా రానున్న వర్షాకాలం కారణంగా ఈ పందులు విచ్చల విడి తిరగడం వాతావరణం కలుషితం అయ్యి దోమలు వ్యాప్తి చెంది ప్రజారోగ్యం దెబ్బతింటుందని అలానే ప్రజలు డెంగ్యూ.మలేరియా.డయేరియా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. వెంటనే సంబధిత అధికారులు పందులు.కుక్కలు.ఆవులు రోడ్ల మీద తిరుగకుండ చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో పట్టణంలోని అన్ని ప్రధాన బస్తీ వాసులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుషణపల్లి నారాయణరాష్ట్ర సీనియర్ నాయకులు అరికిళ్ల దుర్గయ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లె నవీన్నియోజక వర్గ అధ్యక్షుడు గోగర్ల శేఖర్నియోజక వర్గ చెరికల ఇంచార్జిగొమాస రాజంప్రధాన కార్యదర్శి దళిత సంఘాల ఐక్య వేదిక ఎనగందుల శివాజీపట్టణ అధ్యక్షుడు సంగే సారయ్యపట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జాల సంపత్పట్టణ కార్యదర్శిఏల్తూరి సురేష్పట్టణ కార్యదర్శి అరేపల్లి సతీష్పట్టణ నాయకులుగోగర్ల రమేష్ తదితరలు పాల్గొన్నారు



## ఎస్సీ,ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రిని కలిసిన టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్

**- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ,సరిత తిరుపతయ్య**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ శాఖ మంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని,టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర రాజకీయాలలో నడిగడ్డ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులని అందించాలని, ఎస్టీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ నిధులను అధికంగా మంజూరు చేయాలని మంత్రి,ని సరిత తిరుపతయ్య కోరారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలి..

**● సానుకూలంగా స్పందించి అమలకు చర్యలకు తీసుకుంటామని కలెక్టర్ హామీ**



**అక్షర వేదం/పెద్దపల్లి:** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే(హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్‌లు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 451 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు మరో 200ల మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారన్నారు. ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరొకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విధానం అమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యా శాఖ అధికారులతో మట్లాడారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేష్, చిలారాపు కిషన్, తిరి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిరి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతిలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను కలిసిన జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం





**అక్షర వేదం/జగిత్యాల జూన్ 20:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికవగా శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, కోశాధికారి మేన్నేని శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అదనపు కలెక్టర్ బి. ఎస్ లత లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత లు టీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ నాయకులు వారికి మహాసభ జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాగం రమేష్, పిప్పరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారులు




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 20:** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూల్ చేస్తూ,పాఠ్య పుస్తకాలు ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రైవేట్ పాఠశాల,యాజమాన్యాలు పేద విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయి.నిన్న జరిగిన శ్రీ చైతన్య పాఠశాలలో రూ.5,000 నుంచి 10,000 వరకు పాఠ్య పుస్తకాలను యాజమాన్యాలు విద్యార్థులకు విక్రయిస్తున్న,ఇట్టి విషయము ఆధారాలతో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి వచ్చిన ఆ పాఠశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా,ఆ పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తూ,తూ,మంత్రంగా విచారణ చేసి పాఠశాల యాజమాన్యానికి సహకరించి పాఠశాల పై,ఎటువంటి పనిష్మెంట్ ఇవ్వకుండా సహకరిస్తున్నారు శ్రీ చైతన్య పాఠశాల పై,ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆలోచించాల్సిన విషయమే.ఇప్పటికైనా నిద్ర మత్తులో ఉన్న విద్యాశాఖ అధికారులు మత్తును వీడి శ్రీ చైతన్య పాఠశాలపై,తగు చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల కు సహకరించాలని,అలాగే గద్వాలలో ప్రైవేట్ పాఠశాలలు దాదాపుగా 99% పాఠశాలలో ఇదే విధంగా జరుగుతుందని అన్ని పాఠశాల లను,తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## సుందిళ్ల పార్వతి బ్యారేజ్‌ను సందర్శించిన ఎంపీ

**అక్షర వేదం/మంథని:జూన్ 20:** కాలేశ్వరం ప్రాజెక్ట్ అట్టర్ ఫ్లాప్ ప్రాజెక్ట్.నీళ్లు నిధులు నియామకాలు పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రం నేడు లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టుకుపోయింది.లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు కాలేశ్వరం నిర్మించామని చెప్పుకున్న గత ప్రభుత్వం చుక్క నీరు కూడా అందివ్వలేదు.కాలేశ్వరం ప్రాజెక్టు అవసరం లేకున్నా కూడా తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి పంట పండింది.1.50 వేల కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అంటే ప్రజలు అర్థం చేసుకోవాలి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలేశ్వరం ప్రాజెక్టు లో అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ జరుగుతుంది.త్వరలో చర్యలు తీసుకుంటుంది. పెద్దపల్లి జిల్లా పరిధిలోని కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించి 2,978కోట్ల మేరా విద్యుత్ పెండింగ్ బిల్లులు ఉన్నాయి.ఇవన్నీ గత ప్రభుత్వం చేసిన అప్పులేమొత్తంగా నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి 3,404కోట్ల పెండింగ్ విద్యుత్ బిల్లులు.అంటే గత ప్రభుత్వంలో కాలేశ్వరం ప్రాజెక్టు మోటర్లు రన్ చేసినా విద్యుత్ బిల్లులు చూస్తుంటే రైతులకు లాభం కంటే నష్టమే ఎక్కువగా జరిగింది.బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తెలంగాణ రాష్ట్రానికి సుమారు 100 నుండి 150 టిఎంసిల నీటి నష్టం జరుగుతుంది.బనకచర్ల ప్రాజెక్టు ను అడ్డుకుంటాం.డబ్బులు తినే ఉద్దేశంతోనే కేసిఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబు ప్రాజెక్టులు మొదలుపెట్టారు.వచ్చే శీతాకాల సమావేశంలో పార్లమెంట్లో బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకునే విధంగా పోరాటం చేస్తాం.సి డబ్ల్యూ సిఅనుమతులు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు,బిజెపి పార్టీ అండదండలతో మొదలు పెడుతుంది.గత ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు అనే సినిమా చూపించారో అది అట్టర్ ఫ్లాప్ అయ్యిందనీ బి ఆర్ఎస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు.



## ఘనంగా కాంగ్రెస్ గ్రేటర్ వికలాంగుల విభాగం అధ్యక్షులు సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలు...


**● శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్, జూన్ 20 (అక్షర వేదం) :** గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులు దేశగాని సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం గాంధీ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, తదితరులు కలసి సతీష్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సతీష్ గౌడ్ రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన శ్రేయస్సు కోరుకునే కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు సతీష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, భద్రకాళి ఆలయ యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

**- జూన్ 27న హుజురాబాద్ డిపో నుండి ప్రారంభం**



**అక్షర వేదం/హుజురాబాద్,జూన్20:** హుజురాబాద్ ఆర్టీసీ డిపో ప్రయాణికుల కోసం శుభవార్త తెలిపింది. ఈ నెల 27వ తేదీన యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, మరియు భద్రకాళి ఆలయాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ యాత్ర హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు ప్రారంభమై, అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు హుజు రాబాద్‌కు తిరిగి చేరుకుంటుంది.ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కోరారు. ఈ ప్రత్యేక బస్సులో పెద్దలకు ఛార్జీ రూ. 1000/-, కాగా, పిల్లలకు లిరూ. 600/-లిగా నిర్ణయించబడింది. యాత్ర లో నీరు, అల్పాహారం సౌకర్యం కూడా కల్పించబడు తుంది. ముందస్తు బుకింగ్ కోసం ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు: 9959225924, 9704833 971, 9247159535, 9441404841.ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.



## ఐక్యతతోనే అభివృద్ధి..

- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..
- లాల్కోట వెంకటాచారిని సత్కరించిన కుందారం..

**అక్షర వేదం/హైదరాబాద్:** విశ్వబ్రాహ్మణ సమాజం ఐక్యతగా ఉంటూ అభివృద్ధి సాధించాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. రిటైర్డ్ ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్, తెలంగాణ ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ లాల్కోట వెంకటాచారి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సమాజానికి 20 సం.లుగా వెంకట చారి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 75 సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే ఉన్నామని ఇప్పటికైనా రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయాలని కోరారు.

## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులర్పించిన వర్ధన్నపేట ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ భాస్కర్



**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 20:** ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ లో టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్/ఉదయ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నందిపాక భాస్కర్ శుక్రవారం వెలిశాల గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన సీపీఐ నాయకులు

**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 20:** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అర్హులైన సీపీఐ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీపీఐ నాయకులు ప్రతిపాదించిన 75మందికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ అంకేశ్వరపు నాగేష్ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 20:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధి లోని బట్టుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంకేశ్వరపు నాగేష్ గురువారం బైక్ ప్రమాదానికి గురి కాగా.., ఈ విషయం తెలుసుకొని, శుక్రవారంవర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అతన్ని హనుమకొండ సుబేదారి లోని రోహిణి హాస్పిటల్ నందు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదలకు విద్యా వైద్యం అందేలా

# చిత్తశుద్ధితో పనిచేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలి
- చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యునాని ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ
- అటెండెన్స్ రిజిస్టర్, ల్యాబ్, మెడిసిన్ స్టోర్ పరిశీలన
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టల్స్, శానిటేషన్ పై జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం
- గైర్హాజరైన ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**అక్షర వేదం/హైదరాబాద్:** పేదలకు విద్య వైద్యం కచ్చితంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , యునాని ఆస్పత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు మెడికల్ స్టోర్ లో మందుల నిల్వ, క్యాడర్ స్ట్రెంత్, డాక్టర్ల పనితీరుపై పబ్లిక్ హెల్త్ నర్స్ శకుంతల ను అడిగితెలుసుకున్నారు. వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎం లకు ఫోన్ చేసి ఎక్కడున్నారు ఏ వీధిలో వైద్య సేవలు అందిస్తున్నారు ఆ ఆ ఇంటి యజమానితో వారితో మాట్లాడించాలని ఏఎన్ఎం లను సూచించగా వారు సత్వరమే స్పందించి ఇంటి యజమానితో మంత్రి మాట్లాడించారు. మంత్రి వారితో మాట్లాడుతూ వైద్య సేవలు సరిగా అందిస్తున్నారా, మందులు ఇస్తున్నారా, ఏఎన్ఎంలు సరిగా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు చికిత్స అనంతరం మెడిసిన్ అందించాలని అలాగే గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు లకు కచ్చితంగా వైద్యం అందించాలని సూచించారు. ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని నియమించడం జరుగుతుందని అన్నారు. ఓపీ వార్డులో ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కొరత లేకుండా చూడాలని అలాగే వైద్య అధికారులు, ఏఎన్ఎం లు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది, ప్రశంసనీయమైనదని పేదలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో ప్రతివారం పాఠశాలలు, ఆస్పత్రులు, హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని సానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సూపర్వైజర్ శకుంతల, కార్పొరేటర్ విజయ రెడ్డి, వైద్యులు, పాల్గొన్నారు.

# బిల్లులు రాక అసంపూర్తిగా

# రెండు పడకల గదుల నిర్మాణాలు







- అప్పుడేమో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఇప్పుడేమో అధికార పార్టీకి జవాబుదారి లేనితనం

**అక్షర వేదం/మంథని:జూన్ 20:** బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎలక్షన్ ముందు పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చడం మా ఏకైక లక్ష్యమని ఊక దంపుడు ఉపన్యాసాలు చేసి ఇంజనీర్లతో రూపకల్పన సిద్ధం చేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రణాళికలు రూపొందించామని ప్రగల్భాలు పలికి ఎన్నికలు అయిపోయినాక కాంట్రాక్టర్లకు ప్రభుత్వం డబ్బులు చెల్లించక పేదోడి సొంత ఇంటి కలను గత పాలక బిఆర్ఎస్ పార్టీ నీరు గార్చే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్గి పెట్ట లాంటి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిందని కుక్క, కోడి,పశువులు అన్ని ఒకటే గదిలో అని ఇంటికి కొత్తగా అల్లుడు వస్తే కూర్చోడానికి చోటు లేని పరిస్థితి ఉందని మా ప్రభుత్వ అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే అట్లాంటి డబ్బా ఇల్లులు కాకుండా తమ కాళ్లపై నిలిచే విధంగా పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా విశాలంగా రెండు పడక గదుల నిర్మాణం, టాయిలెట్,బాత్రూం నిర్మాణం చేసి ఇస్తుందని గత పాలక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపన్యాసాల్లో మైకులు అరిగిపోయేలాగా పదే పదే అమలు కానీ హామీలు చేసి పది సంవత్సరాలు పరిపాలన చేసి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసే ప్రణాళికలు చేశారు. వివరాల్లోకి వెళ్తే మంథని మున్సిపాలిటీ పరిధి ఐదో వార్డు కూచిరాజుపల్లిలో సర్వేనెంబర్ 165/2 రెండు ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని నివాస స్థలాలు లేని నిరుపేదలకు కేటాయించారు. ముస్లిం మైనార్టీలకు 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు 2018లో గత పాలక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ రెండు పడకల గదులకు శంకుస్థాపన చేశారు. 5.4 కోట్లతో డబల్ బెడ్ రూమ్ లా ఇండ్ల నిర్మాణం చేపట్టి గత బిఆర్ఎస్ పార్టీ రెండు పర్యాయాలు పది సం.రాలు అధికారం చేపట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి ఒక్క నిరుపేద లబ్ధిదారునికి పంపిణీ చేసిన దాఖలు అయితే ఏమాత్రం లేదు. 2009 సం''లోకూచిరాజుపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 165/2 నాలుగు ఎకరాల 12 గుంటల స్థలంలో మూడు బ్లాకులుగా ఒక బ్లాక్ కు 40 చొప్పున 120 డబల్ బెడ్ రూమ్ లకు 70% పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్ కు ప్రభుత్వం నిధులు చెల్లించక పనులు అర్ధాంతరంగా నిలిపి గత కొన్ని రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్ తాటికొండ క్రిష్ట స్వామి అనారోగ్య రీత్యా కొద్ది రోజుల క్రితం కాలం చేయడం జరిగింది. ఇలా అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల్లో గత ప్రభుత్వ నాయకులు చెప్పినట్టు పశువులకు, అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు, పేకాట రాయుళ్లకు అడ్డాగా మారినవి. రెండు పడకల గదుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 43 మంది కూచిరాజుపల్లి, గంగాపురి,ఉస్మాన్ పుర,బోయిన్ పేట్ కాలనీలకు చెందిన నిరుపేదలకు సమీకృత గృహ నిర్మాణం చేపట్టాలని అప్పటి పాలక పక్షం అలాట్మెంట్ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. గృహ నిర్మాణ సంస్థ ద్వారా నిర్మాణం చేసి ఇస్తామని అధికారులు హామీ ఇచ్చి అలాట్మెంట్ ఉత్తర్వు కాపీలను లబ్ధిదారుల నుంచి అప్పటి ప్రభుత్వ యంత్రాంగం వాపస్ తీసుకున్నారు. ఆ సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఇప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయ డం జరిగింది. కానీ ఇప్పుడు ప్రస్తుత పరిస్థితిలో కూచిరాజుపల్లిలో నిర్మాణం చేపట్టిన 120 డబ్బులు బెడ్ రూమ్ ఇంటి లబ్ధిదారులు ఎవరన్నది ఇప్పటికీ తెలియని విషయం. అసలు లబ్ధిదారుల్లో ఎవరున్నారనేది అంతు చిక్కని ప్రశ్న. ఇప్పటికైనా అధికార యంత్రాంగంలో, ప్రభుత్వంలో చలనం వచ్చి యదార్థంగా ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు..

### వివరణ

గత బిఆర్ఎస్ పార్టీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు రూపకల్పన చేసింది. ఏ ఒక్క లబ్ధిదారుకు అంది ఇవ్వలేదు. అసంపూర్తి గా ఉన్న నిర్మాణాలను నిరుపేదలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం పంపిణీ చేయాలని కోరుతున్నాం.

– నాగేల్లి శోభారాణి కూచిరాజుపల్లి ఎస్సీ కాలనీ వాసి





ఈ రెండు పడుక గదుల ఇండ్ల నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్మాణాల్లో ఏలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. కాంట్రాక్టర్లకు బిల్లు రాక నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయినవి. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు గుర్తించి పంపిణీ చేయాలని నా ఆలోచన.

– మా దేశి పద్మ లోడీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు..

# 8 వసంతాలు... కొత్త ప్రయత్నం

అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్థం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి, అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది. ద్వితీయార్థంలోని ప్రేమకథలో ఏమాత్రం బలం లేకపోగా, చాలా సన్నివేశాలు మెలో డ్రామాని తలపిస్తాయి. సంజయ్ రాసిన రాణిమాలిని అనే వేశ్య కథని చదివి, అతనితో ప్రేమలో పడటం కానీ, ఆ ప్రేమని త్యాగం చేయాలనుకోవడం కానీ ఏమాత్రం సహజంగా అనిపించదు. ప్రథమార్థంలో శుద్ధి పాత్ర ఎంత బలంగా, ఎంత హుందాగా కనిపిస్తుందో... చివరికి వచ్చేసరికి ఆ పాత్ర తాలూకు ప్రభావం తగ్గిపోతుంది. అనంతిక సనిల్‌కుమార్ అందం, ఆమె నటన ఈ సినిమాకి ప్రత్యేకం. ఆమె స్క్రీన్ ప్రజెన్స్



ప్రేక్షకుల్ని కళ్లు తిప్పుకోనీయకుండా చేస్తుంది. హావభావాలు అద్భుతం అనిపిస్తాయి. లవర్‌బాయ్‌గా కనిపించిన హను రెడ్డి ప్రేమకథలకి తగ్గ హీరో అనిపిస్తాడు. అతని స్క్రీన్ ప్రజెన్స్ కూడా చాలా బాగుంది. భావోద్వేగాలతోనూ మెప్పిస్తాడు. మరో నటుడు రవి దుగ్గిరాల తన పాత్రకు న్యాయం చేశాడు.సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి కెమెరా పనితనం అద్భుతం అనిపిస్తుంది. ఊటీ, కశ్మీర్ అందాల్ని ఆయన తన కెమెరాతో చూపించిన తీరు మణిరత్నం సినిమాల్ని గుర్తు చేస్తుంది. హెషామ్ సంగీతం మరో హైలైట్. దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కవితాత్మక స్పర్శతో కథని చెప్పాలనుకోవడం మెచ్చుకోదగ్గ ప్రయత్నమే.

# అల్లు అర్జున్, అట్లీ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్




**● యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ఫిక్స్ అయినట్లు టాక్**

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా వస్తున్నా సంగతి తెలిసిందే. బన్నీ కెరీర్ లో 22వ సినిమాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటి నుండే అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. కోలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ లో ఒకటైన సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ పై ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపికా పాడుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.కాగా ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే క్యూరియాసిటీ నెలకొంది. అనిరుధ్, సాయి అబ్యాంకర్ వీరి ఇద్దరు పేర్లు గత కొన్ని నెలలుగా వినిపిస్తున్నాయి. కానీ ఎవరిని లాక్ చేయలేదు మేకర్స్. ఇప్పుడు అందుతున్న విస్వసనీయ సమాచారం ప్రకారం అల్లు అర్జున్, అట్లీ సినిమాకు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను ఫిక్స్ చేసారని తెలిసింది. త్వరలోనే ఈ విషయాన్నీ అధికారకంగా ప్రకటించ బోతున్నారట మేకర్స్. కోలీవుడ్ లో ఇప్పుడు సాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే సూర్య నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం కరుప్పు తో పాటు లోకేష్ కనగరాజ్ నిర్మిస్తున్న బెంజ్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ సినిమాలకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పుడు అల్లుఅర్జున్ అట్లీ కాంబోకు కు కూడా ఈ యువ సంచలం మ్యూజిక్ ఇస్తుండడం మనోడి క్రేజ్ ఎలా ఉందొ తెలుస్తోంది.



# సినిమా వాళ్ల కోసం సితారే జమీన్ పర్

## - ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలసి వచ్చిన అమీర్ ఖాన్

బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సినిమా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమిర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు.ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్‌ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. 'ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చింది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజుల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను' అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ – కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. 'నిజం చెప్పాలంటే ఆమిర్ ఈ కథ నాకెప్పుడో చెప్పారు. ఆయన అప్పుడే ఈ సినిమాపై వర్క్ చేయాల్సింది కాకపోతే ఆ సమయంలో వేరే పేపర్ వర్క్‌లో బిజీగా ఉన్నారు' అని అన్నారు. సల్మాన్ మాటలతో అక్కడున్న ఫొటోగ్రాఫర్లు అందరూ నవ్వులు పూయించారు. ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమె తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.

# శేఖర్ కమ్ములకు పరీక్ష పెట్టిన కుబేర




ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగార్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపోతోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభుత్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతున్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వాధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటాను కోట్లు సంపాదిస్తున్న ఆ కంపెనీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'. దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్భ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరియాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు అనేది 'కుబేర' కథ.రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!! ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు. ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టరే 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే పలు సంఘటనల్లో ఇరుక్కుపోతుంది. ఈ సినిమా చేయడం కూడా అలాంటిదే అనిపిస్తోంది. నటీనటుల్లో చెప్పుకోవాల్సిన మరో వ్యక్తి జిమ్ సార్భ్. కార్పొరేట్ టైకూన్ గా అదరగొట్టేశాడు. మిగిలిన వారూ సందర్భోచితంగా నటించారు. నాగ్ భార్య పాత్రను సునయన చేసింది. అయితే ఎంచుకున్న కథలో దమ్ములేకపోవడం, దాన్ని సరిగా తెర మీద ప్రెజెంట్ చేయక పోవడంతో ప్రేక్షకులు నిరాశకు గురికాకతప్పదు. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని కథను రాసుకుని శేఖర్ కమ్ముల తప్పుచేశారనిపిస్తుంది.



# నాని హిట్-3 సినిమాకు చిక్కులు

**● కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత**

నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్–3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్–1, హిట్–2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్–3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్–3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్–3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు



సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.